క్లుప్తంగా

గూడూరు సీఐగా ఫణిదర్



గూడూరు: మండల కేంద్రంలోని సర్కిల్ పోలీస్‌స్టేషన్ సీఐగా బుధవారం కె.ఫణిదర్ బాధ్యతలు స్వీకరించారు. గూడూరులో ఇప్పటి వరకు సీఐగా పనిచేసిన షేక్ యాసిన్ ఐజీ కార్యాలయం బదిలీ కాగా, మహబూబాబాద్ డీసీఆర్‌బీ స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహించిన ఫణిదర్ గూడూరు సీఐగా బాధ్యతలు చేపట్టారు.

చెక్కుల అందజేత



మహబూబాబాద్: నిరుపేదల ఆరోగ్యానికి భరోసా సీఎం రిలీఫ్ ఫండ్ అని మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. బుధవారం స్థానిక మంత్రి క్యాంపు కార్యాలయంలో రూ.18 లక్షలు విలువ చేసే సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను 36మంది లబ్ధిదారులకు అందజేశారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమ విషయంలో పూర్తి భరోసా కల్పిస్తుందన్నారు.

అవార్డుల ప్రదానం



పెద్దవంగర/దంతాలపల్లి: ఉత్తమ విద్యాబోధన అంకిత భావలతో చేపట్టిన బాధ్యతలకు గాను పెద్దవంగర మండలంలోని బొమ్మకల్లు ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం పూసల శిరీష, దంతాలపల్లి మండలంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల హెచ్‌ఎం శ్రీనివాస్‌కు ఉత్తమ ఉత్తమ హెచ్‌ఎంగా గుర్తింపు పొందారు. మంగళవారం తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా విద్యాదినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని బాలాజీ గార్డెన్‌లో జిల్లా కలెక్టర్ శశాంక, ఎమ్మెల్యే శంకర్ నాయక్ చేతుల మీదుగా ఉత్తమ హెచ్‌ఎంలుగా అవార్డు అందుకొని సన్మానం పొందారు.

స్వచ్ఛతపై దృష్టి సారించాలి



దోర్నకల్: గ్రామాల్లో స్వచ్ఛతపై స్థానిక ప్రజాప్రతినిధులు దృష్టి సారించాలని డీఆర్డీఏ పీడీ సన్యాసయ్య కోరారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం ఈజీఎస్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లోని ప్రతీ ఇంట్లో మరుగుదొడ్లు, ఇంకుడుగుంతలు నిర్మించుకోవాలని, ఇంకుడుగుంతలు లేని ఇళ్లల్లో వృథా నీటిని ఇంటి ఆవరణలోని చెట్లకు మళ్లించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. స్వచ్ఛ సర్వేక్షణ్ జాతీయస్థాయి పురస్కారాలకు ఎంపికయ్యేలా గ్రామాల్లో వసతుల కల్పనతోపాటు అభివృద్ధి జరగాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీఓ అపర్ణ, ఎంపీఓ మున్వర్‌బేగ్, ఏపీఎం శంకర్‌నాయక్, తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం



తొర్రూరు: డివిజన్ కేంద్రంలో నర్సింహులపేట ఉన్నత పాఠశాల 1994–95 టెన్త్ బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం బుధవారం ఘనంగా నిర్వహించారు. పాఠాలు చెప్పిన గురువులను సత్కరించారు.

చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి

నర్సింహులపేట: మండలంలోని నర్సింహులపేట శివారు తీర్మాతండాకు చెందిన భూక్య లాల్‌సింగ్(45)ఆర్థిక ఇబ్బందులతో పురుగుల మందుతాగి ఆత్మహత్య చేసుకున్నాడు. సీఐ మంగీలాల్ కథనం ప్రకారం తీర్మాతండాకు చెందిన లాల్‌సింగ్‌కు ఇద్దరు భార్యలు కోటి, బుజ్జి కలరు. వీరికి సంతానంగా ఇద్దరు కుమారులు, ఒక కూతురు కలరు. కూతురు వివాహం నిమిత్తం అప్పుచేశాడు. వివాహం కోసం చేసిన అప్పులు తీర్చలేక మనస్థాపానికి గురై మంగళవారం పురుగుల మందు తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు అతడిని చికిత్స నిమిత్తం మహబూబాబాద్‌కు తరలించారు. చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. మృతుడి భార్య కోటి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

క్రీడాకారుల ఎంపికలు

మహబూబాబాద్ అర్బన్: తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ స్టేడియంలో రాష్ట్ర స్థాయి అండర్–19, అండర్–25, ఎంపికలు నిర్వహించినట్లు అధ్యక్ష, కార్యదర్శులు పల్ల రామచంద్ర రెడ్డి, దేశబోయిన శ్రీనివాస్ బుధవారం తెలిపారు.

ఆదర్శప్రాయుడు జయశంకర్ సార్

కేసముద్రం: మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌లో బుధవారం ప్రొఫెసర్ జయశంకర్ సార్ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి మార్కెట్ చైర్‌పర్సన్ నీలం సుహాసినిదుర్గేష్ పూలమాల వేసి నివాళులర్పించారు. అదే విధంగా కలువల జెడ్పీ హైస్కూల్‌లో నిర్వహించారు. కార్యక్రమంలో మార్కెట్ సూపర్‌వైజర్ రాజేందర్, ఉపాధ్యాయులు చీకటి వెంకట్రాం, నర్సయ్య పాల్గొన్నారు.

గార్ల: జయశంకర్ సార్ వర్ధంతిని గార్లలో బీఆర్‌ఎస్ పార్టీ శ్రేణులు, అధికారులు ఘనంగా నిర్వహించారు కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు గంగావత్ లక్ష్మణ్‌నాయక్, సర్పంచ్ అజ్మీర బన్సీలాల్, ఎంపీటీసీ శీలంశెట్టి రమేష్, ఎస్సై బానోత్ వెంకన్న, గార్ల సీహెచ్‌సీ డాక్టర్ రాజ్‌కుమార్ జాదవ్, భూక్యా నాగేశ్వరరావు, తోడేటి శ్రీనుగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

దోర్నకల్: స్థానిక మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ మున్వర్ అలీ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ హెల్త్ అసిస్టెంట్ అహ్మద్, బీఆర్‌ఎస్ నాయకులు కొత్త వీరన్న, యశోధర్‌జైన్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

నెల్లికుదురు: ప్రొఫెసర్ జయశంకర్ అందరికి ఆదర్శ ప్రాయుడని ఎంఈఓ గుగులోతు రాము అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జయశంకర్ చిత్రపటానికి బుధవారం పూలమాలలు వేసి నివాళులర్పిచారు. అనంతరం పాఠశాలలో విద్యార్థుల చేత యోగా విన్యాసాలు చేయించారు.



కేసముద్రం: నివాళులర్పిస్తున్న మార్కెట్ చైర్‌పర్సన్



నెల్లికుదురు: నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు



దోర్నకల్: మున్సిపల్ కార్యాలయంలో..



గార్లలో..

చిన్నగూడూరు: మండలంలోని జయ్యారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మురళి, మధు, ఉపేందర్, రామ్మోహన్ రెడ్డి, నవీన్, కిషన్ నాయక్, రహీమున్నీసా పాల్గొన్నారు.

మహబూబాబాద్ అర్బన్: మానుకోట జిల్లా కేంద్రంలోని నూకల రామచంద్రరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అధ్యాపకులు జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, అధ్యాపకులు పాల్గొన్నారు.

పెద్దవంగర: మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో తహసీల్దార్ రమేష్‌బాబు, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ, ఎంపీడీఓ వేణుగోపాల్‌రెడ్డి, హెచ్‌ఎం విజయ్ కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ వస్తే సంక్షేమ పథకాలు పోతాయ్

● ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్

మరిపెడ రూరల్: రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే బీఆర్‌ఎస్ ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలన్ని పోతాయని, ఎప్పుడెప్పుడు దోచుకుందామని వాళ్లు ఎదురు చూస్తున్నారే తప్పా వాళ్లు ఒరగబెట్టేది ఏమి లేదని ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ ఆరోపించారు. మరిపెడ మండలం బీచ్‌రాజ్‌పల్లి, ఎల్లారిగూడెం, జర్పులతండా, ఉల్లెపల్లి, లూనావత్‌తండాలో 10వ రోజు బుధవారం ఎమ్మెల్యే పర్యటన కొనసాగింది. పలుగ్రామాల్లోని అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం ఎల్లారిగూడెం సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్‌ను ఓడించే శక్తి తెలంగాణ రాష్ట్రంలో ఏ పార్టీకి లేదన్నారు. అక్కడ రాష్ట్రంలో గెలిచేది కేసీఆర్, ఇక్కడ డోర్నకల్‌లో గెలిచేది రెడ్యానాయక్‌కే అన్నారు. ఆయా గ్రామాల్లో అర్హులైన వారికి డబుల్ బెడ్రూం ఇళ్లు, దళితబంధు మంజూరు చేయనున్నట్లు ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్, జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డీఎస్ రవిచంద్ర, ఎంపీపీ గుగులోతు అరుణరాంబాబు, జడ్పీటీసీ తేజావత్ శారద, మరిపెడ మున్సిపాలిటీ చైర్మన్ గుగులోతు సింధూర, మండల పార్టీ అధ్యక్షుడు సత్యనారాయణరెడ్డి, బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు అచ్చుతరావు, పీఏసీఎస్ చైర్మన్ చాపల యాదగిరిరెడ్డి, ఓడీసీఎంఎస్ మాజీ చైర్మన్ మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు. తండా ప్రజల కోరిక మేరకు వచ్చే ఎన్నికల నాటికి జర్పుల తండాను ప్రత్యేక గ్రామ పంచాయతీగా అయ్యేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే తండా వాసులకు హామీ ఇచ్చారు.



ఎల్లారిగూడెంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి

తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆధ్యాత్మి దినోత్సవం సందర్భంగా మండలంలోని బీచ్‌రాజ్‌పల్లి శివారు గుట్టపై గల శ్రీ అభయాంజనేయ స్వామి వారి ఆలయంలో ఎమ్మెల్యే దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

దరఖాస్తుల ఆహ్వానం

మహబూబాబాద్ అర్బన్: జిల్లాలోని మైనార్టీ రెసిడెన్షియల్ స్కూళ్లలో 2023–24విద్యా సంవత్సరంలో ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేయడానికి అర్హులైన విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి శ్రీనివాస్‌రావు బుధవారం తెలిపారు. మహబూబాబాద్, డోర్నకల్, తొర్రూరు మైనార్టీ రెసిడెన్షియల్ బాలుర, బాలికలు పాఠశాలల్లో 5నుంచి 10వ తరగతుల్లో ఖాళీగా ఉన్న 127సీట్ల భర్తీకి దరఖాస్తు చేసుకోవాలన్నారు. వివరాలకు 7331170852, 9550950343 నంబర్లలో సంప్రదించాలన్నారు.

అభివృద్ధి భ్రమలు కల్పిస్తున్నారు..

● ఏఐసీసీ ఆదివాసీ విభాగం జాతీయ ఉపాధ్యక్షుడు బెల్లయ్యనాయక్

మహబూబాబాద్ రూరల్: దశాబ్ది ఉత్సవాల వేడుకల పేరుతో ప్రభుత్వం అన్నిరంగాల్లో తెలంగాణ అభివృద్ధి చెందిందనే భ్రమలు కల్పిస్తున్నారని ఏఐసీసీ ఆదివాసీ విభాగం జాతీయ ఉపాధ్యక్షులు డాక్టర్ తేజావత్ బెల్లయ్యనాయక్ అన్నారు. జిల్లా కేంద్రంలోని బెల్లయ్యనాయక్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బుధవారం ఆయన మాట్లాడారు. గురువారం రోజున అమరవీరులకు నివాళితో ముగింపు అని ప్రకటించడం విచారకరమన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పదేళ్లు కాకముందే ఇన్నిరోజుల పాటు కార్యక్రమాలు పెట్టి ప్రజల దృష్టిని మరల్చుతున్నారని విమర్శించారు. జీఓ నంబర్ 3ను ఎందుకు కొట్టివేశారో అనే అంశంపై సుప్రీంకోర్టుకు మంత్రి సత్యవతిరాథోడ్ సమాధానం ఇవ్వలేకపోయారన్నారు. రూ.1.25 లక్షల కోట్ల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసి కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో మోసం చేశారన్నారు. 1200 మంది అమరులు త్యాగం చేస్తేవారి పేర్లు ప్రకటించే స్థితిలో ప్రభుత్వం లేకపోవడం సిగ్గుచేటన్నారు. సీఎం కేసీఆర్ చెప్పిన ఏమాట మీద కూడా నిలబడకుండా తెలంగాణ ద్రోహిగా మిగిలిపోతారని పేర్కొన్నారు. సమావేశంలో మేకల వీరన్నయాదవ్, బానోత్ ప్రసాద్‌నాయక్, పేరుమాండ్ల గుట్టయ్య, ముల్లంగి ప్రతాప్‌రెడ్డి, జిన్నారెడ్డి వెంకటేశ్వర్లు, బోడ రవి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బెల్లయ్యనాయక్

రుణమాఫీ అమలులో ప్రభుత్వం విఫలం



మాట్లాడుతున్న మండల వెంకన్న

గార్ల: రైతులకు రుణమాఫీ చేయడంలో విఫలమైన కేసీఆర్ ప్రభుత్వాన్ని రానున్న సార్వత్రిక ఎన్నికల్లో రైతులు చిత్తుచిత్తుగా ఓడించాలని ఏఐకేఎంఎస్ రాష్ట్ర కార్యదర్శి మండల వెంకన్న పిలుపునిచ్చారు. బుధవారం గార్ల మండలం సత్యనారాయణపురం గ్రామంలో జరిగిన రైతు సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎన్నికల ముందు రూ.లక్ష లోపు రుణాలు వున్న రైతులందరికీ రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చిన కేసీఆర్ ప్రభుత్వం, నేటికీ చేయకపోవడంపై ఆయన ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అదే విధంగా వ్యవసాయ సీజన్ ప్రారంభం అవుతున్న తరుణంలో రైతులకు రాయితీపై నాణ్యమైన విత్తనాలు, పురుగుమందులు సరఫరా చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు యాస వెంకటనారాయణ, సంఘం జిల్లా కార్యదర్శి సక్రు, నందగిరి వెంకటేశ్వర్లు, సమ్మన్న, వెంకన్న, వీరభద్రం, వెంకన్న పాల్గొన్నారు.

జిల్లాలో పరిశ్రమలు ఏర్పాటు చేయాలి

నెహ్రూసెంటర్: గిరిజన జిల్లా అయిన మానుకోటలో భారీ పరిశ్రమలు ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతకు, కార్మికులకు ఉపాధి కల్పించాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు గునిగంటి రాజన్న అన్నారు. పార్టీ మండల కమిటీ సమావేశం చేపూరి గణేష్ అధ్యక్షతన బుధవారం పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈసందర్భంగా రాజన్న మాట్లాడుతూ.. అత్యధికంగా గిరిజనులు ఉన్న మానుకోట ప్రాంతంలో ఎలాంటి పరిశ్రమలను ఏర్పాటు చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. విభజన చట్టాన్ని అమలు చేస్తూ బయ్యారంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలో గుడిసెలు వేసుకున్న పేదలందరికీ పట్టాలు ఇవ్వాలన్నారు. సమావేశంలో సీపీఎం మండల కార్యదర్శి రాంమ్మూర్తి, జిల్లా కమిటీ సభ్యులు మహేష్, నాయకులు సురేష్, బాలు, నర్సింహారావు, గణేష్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న గునిగంటి రాజన్న

విద్యార్థులకు పారితోషికం అందజేత

మహబూబాబాద్ రూరల్: విద్య విలువ కట్టలేని ఆస్తి అని, ప్రతి విద్యార్థి ఆత్మవిశ్వాసంతో విద్యను అభ్యసిస్తూ భవిష్యత్ నిర్మాణం చేసుకోవాలని డీఈఓ పి.రామారావు తెలిపారు. మహబూబాబాద్ మండలంలోని కంబాలపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్థానిక ఉపాధ్యాయులు రామసహాయం శ్రీధర్ రెడ్డి చొరవతో బుధవారం నూకల కృష్ణారెడ్డి మెమోరియల్ ట్రస్టు ద్వారా వారి కుమారుడు నూకల మహేందర్ రెడ్డి 2023వ సంవత్సరంలో పదోవ తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు పొందిన సాయిలేఖ్యకు రూ.10 వేలు, ద్వితీయ స్థానం పొందిన ప్రశాంత్ కు రూ.5 వేలు, తృతీయ స్థానం పొందిన సాయితేజకు రూ.3 వేలు నగదు పారితోషకంగా అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ఎస్.రమేష్ బాబు, ఉపాధ్యాయులు విష్ణువర్ధన్, వెంకట రామనరసయ్య, గురునాథరావు, నరేష్ కుమార్, ఉప్పలయ్య, శిభారాణి, తిరుపతి, సతీష్ కుమార్, సోమేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులతో డీఈఓ రామారావు, ఉపాధ్యాయులు

‘చలో మానుకోట’ను జయప్రదం చేయండి



వాల్‌పోస్టర్లు ఆవిష్కరిస్తున్న సంఘం నాయకులు

మరిపెడ: చలో మానుకోటను జయప్రదం చేయాలని ఎరుకల సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు పేరం వీరస్వామి కోరారు. ఈమేరకు మరిపెడలో బుధవారం వాల్‌పోస్టర్లు ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జులై 7న మానుకోటలో తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం జిల్లా మహాసభలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఆర్టికల్ 3 ప్రకారం ఏకలవ్య వెనుకబడిన తరగతులకు చెందిన వారికి అభివృద్ధి నిధులు కేటాయించాలని ఉన్నప్పటికి ప్రభుత్వాలు నిధులు కేటాయించడం లేదన్నారు. కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి కుంభం ప్రశాంత్, మండల అధ్యక్షుడు కట్ట రవీందర్, యూత్ జిల్లా అధ్యక్షుడు కట్ట రవీందర్, మండల ప్రధానకార్యదర్శి అంగడి రమేష్ పాల్గొన్నారు.

యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం

జిల్లా వ్యాప్తంగా బుధవారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే శంకర్‌నాయక్ మాట్లాడుతూ.. యోగాతో సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటామన్నారు. ప్రతి ఒక్కరూ యోగా చేయాలన్నారు. ఆయా కార్యక్రమాల్లో జైలర్ శ్రీనివాసరావు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి. చంద్రశేఖరప్రసాద్, తదితరులు పాల్గొన్నారు. - సాక్షి నెట్‌వర్క్



మహబూబాబాద్: యోగాలో పాల్గొన్న ఎమ్మెల్యే శంకర్‌నాయక్



దోర్నకల్: నిర్మలా స్కూల్‌లో..



గార్ల: గిరిజన ఆశ్రమ పాఠశాలలో..



గూడూరు: ప్రభుత్వ హోమియో వైద్యశాల ఆవరణలో..



మహబూబాబాద్ అర్బన్: యోగా డే ఆకృతిలో విద్యార్థులు



కేసముద్రం: ఇనుగుర్తిలో యోగా ఆకృతిలో విద్యార్థులు



మహబూబాబాద్ రూరల్: సబ్ జైలులో ఆసనాలు వేసున్న జైలర్ శ్రీనివాసరావు

సంక్షిప్త సమాచారం

దళితులపై వివక్ష సరికాదు

తొర్రూరు రూరల్: దళిత కుటుంబాలపై ప్రభుత్వం వివక్ష చూపాడం సరికాదని వృత్తి సంఘాల జిల్లా కన్వీనర్ బొల్లం అశోక్ అన్నారు. బుధవారం మండలంలోని అమ్మాపురం గ్రామ ఎస్సీ కాలనీలో సందర్శించిన సంఘం నాయకులు ఇంటింటా సర్వే చేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు ఎండి యాకుబ్, డొనక దర్గయ్య, రవి, యాకయ్య, యాకాంత, తదితరులు పాల్గొన్నారు.

చర్య తీసుకోవాలి

కేసముద్రం: కేసముద్రంలో అనుమతి లేకుండా నడిపిస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి సాయికుమార్, డివిజన్ కార్యదర్శి సూర్యప్రకాశ్ డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవనంలో సంఘం ఆధ్వర్యంలో కోఆర్డినేటర్ ఖాదర్‌కు వినతి పత్రాన్ని అందజేశారు.

కేసీఆర్ కిట్ అందజేత

దంతాలపల్లి: మండలకేంద్రంలో గల ప్రజావైద్యశాలలో మంగళవారం మండలంలోని రేపోని గ్రామానికి చెందిన నర్కుటి జ్యోతికి సుఖప్రసవం చేసి ఆమెకు బుధవారం కేసీఆర్ కిట్ అందజేశారు. కార్యక్రమంలో వైద్యురాలు చైతన్య, ఎఎస్‌ఎం కళావతి, తదితరులు పాల్గొన్నారు.

పోరాట యోధుడు కృష్ణ

గూడూరు: విప్లవ ఉద్యమాన్ని అతి, మితవాద, అవకాశవాదులను ఓడిస్తూ ప్రజాయుద్ధ పంథాను రూపొందిన శిల్పి కామ్రెడ్ డీవీ.కృష్ణ అని సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా సంయుక్త మండలాల సహాయ కార్యదర్శి పైండ్ల యాకయ్య, ఈరెల్లి మల్లేషం అన్నారు. మండల కేంద్రంలో బుధవారం కృష్ణ ప్రథమ వర్ధంతి వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. జూన్ 22 నుంచి 26 వరకు రాష్ట్ర వ్యాప్తంగా వర్ధంతిని నిర్వహిస్తున్నామన్నారు.

నోటు పుస్తకాల పంపిణీ

మరిపెడ: మరిపెడలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నోటుపుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రెడ్డి సంఘం నాయకులు గంట్ల సుధాకర్‌రెడ్డి, మల్లు ఉపేందర్‌రెడ్డి, వెర్మరెడ్డి నర్సిరెడ్డి, చాపల శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

‘గిరిజన బంధు’ అమలు చేయాలి

కురవి: తక్షణమే రాష్ట్ర ప్రభుత్వ గిరిజన బంధును అమలు చేయాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా నాయకుడు మాలోత్ కిషన్‌నాయక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహం ఎదుట గిరిజన బంధును అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు దేవా, కిషన్‌నాయక్, రాజానాయక్, హేమరాజునాయక్ పాల్గొన్నారు.

రోడ్డు పక్కకు దూసుకెళ్లిన గ్రానైట్ లారీ

కురవి: గ్రానైట్ రాళ్ల లోడుతో కురవి నుంచి ఖమ్మం వైపు వెళ్తున్న లారీ సీరోలు మండలం ఉప్పరిగూడెం శివారు సేట్‌రాం తండా సమీపంలో ఖమ్మం జాతీయ రహదారి పక్కకు బుధవారం దూసుకెళ్లడంతో లారీపై ఉన్న రెండు పెద్ద రాళ్లు చేనులో కిందపడిపోయాయి. తెల్లవారుజామున ప్రమాదం జరగడంతో పెద్ద ప్రమాదం తప్పింది. గ్రానైట్ లారీల రాకపోకలపై పట్ల అధికారులు పర్యవేక్షించి స్పీడును కంట్రోల్ చేయిస్తే ఇలాంటి ప్రమాదాలు జరగకుండా ఉంటాయని పలువురు బావిస్తున్నారు.

కేసును ఎత్తివేయాలి

బయ్యారం: ములుగు జిల్లా తాడ్వాయి పోలీసులు ఉద్యమకారులపై పెట్టిన కుట్ర కేసును ఎత్తివేయాలని పీవోడబ్ల్యూ జిల్లా కార్యదర్శి ఊకే పద్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమించిన పీఓడబ్ల్యూ నేత సంధ్య తదితరులపై పెట్టిన కుట్ర కేసును ఎత్తివేయాలని కోరుతూ బుధవారం మండలంలోని గురిమెళ్లలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. కార్యక్రమంలో నాయకులు వీరమ్మ, రమణ, సూరమ్మ, నర్సయ్య, సమ్మయ్య, ఎర్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

బీమా చెక్కు అందజేత

మరిపెడ రూరల్: మండలం వీరారం గ్రామానికి చెందిన కొప్పుల మణెమ్మ కుటుంబానికి ఎపాలసీ కింద మంజూరు అయిన రూ.76,920 చెక్కును సర్పంచ్ అజ్మీర పద్మ తపాలా శాఖ వారి ఆధ్వర్యంలో బుధవారం అందజేశారు. తపాలా శాఖ సహాయ పర్యవేక్షకులు సైదానాయక్, ఉపసర్పంచ్ లింగయ్య పాల్గొన్నారు.

భవనం నిర్మించాలి

మహబూబాబాద్ అర్బన్: మానుకోట జిల్లా కురవి మండల కేంద్రంలో చౌక్ల తండ మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల సొంత భవనం ఏర్పాటు చేయాలని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి దేవేందర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని డీఈఓ కార్యాలయంలో బుధవారం సూపరింటెంట్ సురేష్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బాదావత్ రాంబాబు, నాయకులు అరవింద్, సాయికుమార్, ఉదయ్ కిరణ్, ఈశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ..

నర్సింహులపేట: ఉస్మానియ యూనివర్శిటీ తెలంగాణ విద్యార్థి ఉద్యమ నాయకుడు నెహ్రూనాయక్ తండ్రి హరిసింగ్ ఇటీవల మృతి చెందగా బుధవారం హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు.

చర్చి, మసీదుల్లో ఎమ్మెల్యే ప్రార్థనలు

మహబూబాబాద్ రూరల్: దశాబ్ది వేడుకల్లో భాగంగా జిల్లా కేంద్రంలోని చర్చిలు, మసీదుల్లో బుధవారం ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ ప్రత్యేక ప్రార్థనల చేశాడు. కార్యక్రమంలో డాక్టర్ సీతామహాలక్ష్మి, మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



ప్రార్థనలో పాల్గొన్న ఎమ్మెల్యే శంకర్‌నాయక్

ఆలయంలో ప్రత్యేక పూజలు

నర్సింహులపేట/గార్ల/కేసముద్రం: ఆధ్యాత్మిక దినోత్సవం పురస్కరించుకొని మండలాల్లోని ఆలయాల్లో నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.